క్లుప్తంగా

చౌడేశ్వరీదేవి గ్రామోత్సవం



సంగం: చేనేత కార్మికుల ఆరాధ్య దైవం బాలచౌడేశ్వరీదేవి అమ్మవారి గ్రామోత్సవం సంగం రాళ్లచెలికలో సోమవారం అర్ధరాత్రి వైభవంగా జరిగింది. సోమవారం అమ్మవారి జయంతిని పురస్కరించుకుని సకల ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేకాలంకారం చేసి పూజలు నిర్వహించారు. బాలచౌడేశ్వరీ అమ్మవారి ఉత్సవమూర్తిని విశేష పూలతో సుందరంగా అలంకరించి, గ్రామోత్సవం చేశారు. అమ్మవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించారు.

నేడు భట్టువారిపాళెంలో గడపగడపకు మన ప్రభుత్వం

కలిగిరి: మండలంలోని భట్టువారిపాళెంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మేకపాటి రాజారెడ్డి నిర్వహిస్తారని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి మంగళవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

ఎంపీపీకి అభినందనలు

చేజర్ల: చేజర్ల నూతన ఎంపీపీ తూమాటి విజయ భాస్కర్‌రెడ్డి ఏఓ శశిధర్ మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల బృందం కలిసి సన్మానించారు. యూటీఎఫ్ జిల్లా నాయకులు రవిబాబు, సుబ్రహ్మణ్యం, నరహరి, వెంకటకృష్ణారెడ్డి, రాఘవేంద్రరావు, సాధిక్, రమణయ్య, శంకర్, చిట్టిబాబు, వెంకటేశ్వర్లు, జావేద్ ఉన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఉదయగిరి: సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పంచాయతీ రాజ్ డీఈఈ సుబ్బారెడ్డి సూచించారు. ఆయన మంగళవారం మండలంలోని శకునాలపల్లిలో రూ.5 లక్షల జీజీఎంపీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలన్నారు. ఆయన వెంట ఏఈ నందకిషోర్, సిబ్బంది ఉన్నారు.

వంటేరును కలిసిన రాజగోపాల్‌రెడ్డి



రాజగోపాల్‌రెడ్డిని సత్కరిస్తున్న వంటేరు

జలదంకి: ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం సాయంత్రం కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డిని కలిశారు. బ్రాహ్మణక్రాక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సమావేశమయ్యారు. వంటేరు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజగోపాల్‌రెడ్డిని శాలువాలతో సత్కరించారు. అనంతరం మండల రాజకీయ పరిస్థితులపై చర్చించుకున్నారు.

కౌలు రైతు కార్డులతో బహుళ ప్రయోజనాలు

దుత్తలూరు: కౌలు రైతు కార్డులతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని తహసీల్దార్ సోమ్లానాయక్ తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ సిబ్బందితో కౌలు రైతు కార్డుల జారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కౌలు రైతు కార్డులు అందజేయాలన్నారు. వీటి ద్వారా పంట రుణాలు, పంట నష్టం, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, రైతుభరోసా, పీఎం కిసాన్ తదితర ప్రయోజనాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుకు గడువు నేడు

ఆత్మకూరు: పట్టణంలోని ఏపీ గురుకుల బాలికల విద్యాలయంలో తెలుగు టీచర్ పోస్టు ఖాళీ భర్తీకి దరఖాస్తు చేసుకునేందుకు బుధవారం చివరి గడువు అని కళాశాల ప్రిన్సిపల్ హెచ్ఎస్ అన్నపూర్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు ఉపాధ్యాయిని ఖాళీకి తెలుగు పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు.

క్రికెట్ కిట్ల అందజేత



ఆత్మకూరు: పట్టణంలోని ఏసీఎస్ఆర్‌కాలనీకి చెందిన పలువురు యువకులు క్రికెట్ కిట్‌లు కావాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని కోరడంతో ఆయన క్రికెట్ కిట్‌లు అందజేశారు. మంగళవారం తన కార్యాలయంలో కాలనీకి చెందిన మూడు బ్యాచ్‌ల యువతకు క్రికెట్ కిట్‌లు అందజేశారు. కాలనీ యువత వంశీ, చిన్నా, వెంకటరమణ, తాళ్ల ప్రకాష్, పూసల వెంకట రమణ, ఎన్ తిరుపాలు, బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- సీహెచ్‌సీ నూతన భవనం ప్రారంభం



ఆత్మకూరు అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, దీంతో వాటి ఫలితాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండ్ సమీపంలో పాత ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో రూ.95.40 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ భవనాన్ని డీఎంహెచ్ఓ పెంచలయ్యతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు సంపూర్ణ నమ్మకం ఏర్పడిందన్నారు. మంచి చేస్తున్నా ప్రతిపక్షాలు విమర్శలు చేయడం వారి విచక్షణకు వదిలేస్తున్నామన్నారు. అమ్మ ఒడి, విద్యా, వసతి దీవెనలు, నాడు–నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుక తదితర కార్యక్రమాలతో విద్యా రంగానికి వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. భవిష్యత్‌లో వాటి ఫలితాలు కనిపిస్తాయన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 3,200పైగా రోగాలకు వైద్యం సాయం అందుతుందన్నారు. ఇటీవల కాలంలో 91 శాతం జీఎస్టీ కలెక్షన్లు తొలి త్రైమాసికంలోనే వసూలు అయ్యాయంటే సామాన్యమైన విషయం కాదని ప్రజల, వ్యాపార వర్గాల పరిస్థితులు బాగుండడంతో ఇలాంటి ఫలితాలు కనిపిస్తున్నాయని ఇది దేశంలోనే రికార్డ్ అన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్న సారథ్యంలో వైఎస్సార్‌సీపీ 175కి 175 స్థానాలు సాధిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను కొందరు ప్రశ్నించగా తొలి ప్రాధాన్యం ఓట్లు వైఎస్సార్‌సీపీకే దక్కాయని, రెండో ప్రాధాన్యత ఓటుతో ఆ పార్టీ గెలిచిన విషయం గుర్తించాలన్నారు. ఇటీవల ఇండియాటుడే వంటి మూడు ప్రముఖ కంపెనీలు కేంద్ర ప్రభుత్వ పాలనపై సర్వే నిర్వహిస్తుండగా, రాష్ట్ర పాలనపై సైతం కొనసాగిన సర్వేలో పార్లమెంట్ స్థానాలు 25కి 24 వైఎస్సార్‌సీపీకి వస్తాయని సర్వేలో తేలిందంటే ఇక 175 సీట్లు సాధించడం కష్టంకాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ సాధు కరుణకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకటరమణమ్మ, కమిషనర్ బి నాగేశ్వరరావు, వైస్ చైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, సొసైటీ అధ్యక్షుడు ఎస్ ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు పి పెంచలయ్య, టి తిరుపతమ్మ, రాధికారెడ్డి, మహబూబ్‌బాషా, పార్టీ నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, సయ్యద్ జమీర్, కలాం, సీహెచ్‌సీ డాక్టర్ షేక్ అస్మా, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షకు విశేష ఆదరణ



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



సీతారామపురంలో ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న మేకపాటి రాజారెడ్డి



బీకే అగ్రహారంలో ధ్రువీరణ పత్రాలు అందిస్తున్న వంటేరు, తహసీల్దార్ పద్మావతి

- కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: అర్హులైనప్పటికీ పథకాలు అందని పేదల సమస్యల పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేశారని, ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వేను నిర్వహిస్తుండడంతో విశేష ఆదరణ లభిస్తోందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కావలిలో 29, 31 వార్డుల్లో మంగళవారం జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ శిబిరాల ధ్రువపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పథకాలు లేదా సర్టిఫికెట్లకు సంబంధించిన ఏవైనా సమస్యల కోసం ప్రజలు 1902 ప్రత్యేక హెల్ప్ లైన్‌కు కాల్ చేయవచ్చు.

చిరువ్యాపారుల తోడుగా...

చిరు వ్యాపారుల కష్టాల్లోంచి పుట్టుకొచ్చిందే జగనన్న తోడని, వరుసగా నాల్గో ఏడాది జగనన్న తోడు పథకాన్ని అమలు చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో జగనన్న తోడు పథకం ద్వారా అక్కచెల్లెమ్మకు ఆర్థిక సహాయం చేశారన్నారు. జగనన్న తోడు ద్వారా లబ్ధిపొందిన వారిలో 80 శాతం అక్కా చెల్లెమ్మలే ఉన్నారన్నారు. దేశంలో ఎక్కడా జరగడం లేదు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీకే శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ ఈ కిరణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఉచిత సేవలు

అల్లూరు: జగనన్న సురక్ష ద్వారా రాష్ట్ర ప్రజలకు ఉచిత సేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సింగపేటలో జగనన్న సురక్షలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల నేత దండా కృష్ణారెడ్డి, ఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్, మధురెడ్డి, తాండ్ర మల్లి, దాసరి వెంకటరమణయ్య, తంబిరాజు, మేడా కృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నిమ్మల భాస్కర్, ఇస్సారపు కుమార్ పాల్గొన్నారు.

పేద ప్రజలకు వరం జగనన్న సురక్ష: వంటేరు

జలదంకి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరమని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీకే అగ్రహారం సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వంటేరు మాట్లాడుతూ నాలుగేళ్ల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరిందన్నారు. అనంతరం దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి, సర్పంచ్ ఇండ్ల సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. చామదల సచివాలయంలో ఎంపీడీఓ శ్రీధర్‌బాబు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు పసుపులేటి ప్రసాద్, సచివాలయ కన్వీనర్ వంటేరు చినలక్ష్మీ నరసారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష శ్రీరామరక్ష

సీతారామపురం: దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలందరికీ పూర్తి స్థాయిలో మేలు చేయాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష ప్రవేశ పెట్టారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం సీతారామపురం బిట్–2 సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందుకోలేని వారికి లబ్ధి చేకూర్చేందు కోసమే జగనన్న సురక్ష ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అవసరమైతే సర్టిఫికెట్లు తీసుకోవాలంటే రోజుల తరబడి మండల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని, వారి ఇళ్ల వద్దకే సర్టిఫికెట్లు అందించే పరిస్థితి వచ్చిందంటే దానికి కారణం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, జెడ్పీటీసీ చెరుకుపల్లి రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నేలటూరి శారమ్మ, సర్పంచ్ భాగ్యకుమారి, తహసీల్దార్ షాజియా, ఎస్ఎఫ్‌డీ సంస్థ చైర్మన్ కలివెల ఎలీషాకుమార్, జేసీఎస్ కన్వీనరు మాబయ్య, రామిశెట్టి తిరుపతయ్య, చప్పిడి తిరుపతిరెడ్డి, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రతిష్టాత్మకం

వరికుంటపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గవదగట్ల వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ అన్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.నారాయణమ్మ, మండల రెండో ఉపాధ్యక్షుడు దేవనబోయిన మధు, ఎంపీడీఓ విజయ భాస్కరరావు, ఎంపీటీసీ వసంతకుమారి, టి.కొండారెడ్డిపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, పి.సుబ్బరత్నమ్మ, కో–ఆప్షన్ సభ్యుడు జిలానీబాష, నాయకులు రసూల్ తదితరులు పాల్గొన్నారు.

జగన్న సురక్ష ఎంతో ఉపయోగం

కలిగిరి: జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని డ్వామా పీడీ వెంకటరావు తెలిపారు. మంగళవారం మండలంలోని తెల్లపాడులో 328 సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్‌వీ కళాధర్‌రావు, తహసీల్దార్ శ్రీరామకృష్ణ, ఈఓపీఆర్డీ వెలుగోటి మధు, సర్పంచ్ మారేళ్ల దొరసానమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మారేళ్ల ప్రభావతి, స్థానిక నాయకులు పద్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మహాదేవరెడ్డి, ఇర్మియ, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడమే లక్ష్యం

చేజర్ల: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించిందని చేజర్ల మండల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోటితీర్థం సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పథకాలు అందించేందుకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తోంది. ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లా, ఏఓ శశిధర్, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోతం వెంకటసుబ్బయ్య, మండల జేసీఎస్ కోఆర్డినేటర్ పూనూరు బాలంగాధర్‌రెడ్డి మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, ఈఓపీఆర్డీ రామయ్య, ఇరిగేషన్ ఏఈ సురేష్ పాల్గొన్నారు.

అనంతసాగరంలో

మండలంలోని చిలకలమర్రి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ఎవరికి ఎటువంటి సమస్య ఉన్నా అక్కడిక్కడే పరిష్కరిస్తున్నామన్నారు. మండల జేసీఎస్ కోఆర్డినేటర్ అక్కల రెడ్డి అంకిరెడ్డి, ఎంపీడీఓ మధుసూదన్‌రావు, ఎంపీటీసీ పి.వెంకటేశ్వర్లు, గుడిగుంట సర్పంచ్ నర్సింహరాజు, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు శ్రీరామరక్ష

దుత్తలూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పేదలకు శ్రీరామరక్ష అని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం మండలంలోని నందిపాడులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లెక్కల లక్ష్మీకాంతమ్మ, ఎంపీపీ చేజర్ల జయంత్‌రెడ్డి, తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీఓ సాయిప్రసాద్, సొసైటీ అధ్యక్షులు ఉండేల గురవారెడ్డి, చేజర్ల చలమారెడ్డి, మండల నాయకులు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి.సర్పంచ్ హజరత్తమ్మ, ఎంపీటీసీ ఎస్తేరమ్మ పాల్గొన్నారు.



తెల్లపాడులో సర్టిఫికెట్లు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కోటితీర్థంలో సర్టిఫికెట్ అందిస్తున్న ఎంపీపీ

జగనన్న సురక్ష వరం

ఉదయగిరి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ మోది రామాంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని అప్పసముద్రంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో దరఖాస్తుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, తహసీల్దార్ జగదీష్‌బాబు, ఇన్‌చార్జి ఎంపీడీఓ మల్లికార్జునరావు, సర్పంచ్ సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ జగనన్న సురక్ష

ఆత్మకూరురూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నామని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని నువ్వూరుపాడు సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష ధృవపత్రాల పంపిణీలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ కటారి దొరసానమ్మ, ఎంపీటీసీ గడ్డం సుచిత్ర, తహసీల్దారు లక్ష్మీ నరసింహం, ఏఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ ఉషారాణి, దేపూరు సర్పంచ్ రావిళ్ల వెంకటేశ్వర్లు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

814 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మండలంలోని బూదవాడలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మొత్తం 814 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. తహసీల్దారు ఆనందరావు, వైఎస్సార్‌సీపీ మండలకన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నాయుడు హజరత్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ మస్తాన్‌ఖాన్ పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా జగనన్న ప్రభుత్వం

కొండాపురం: పేద ప్రజలకు అండగా జగనన్న ప్రభుత్వం అండగా ఉండి సంక్షేమ పథకాలు అందిస్తోందని జెడ్పీటీసీ ఎల్లావుల వెంకట్రావ్ అన్నారు. మంగళవారం సాయిపేట సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. దరఖాస్తుదారులకు ధ్రువపత్రాలను అందించారు. తహసీల్దార్ హుస్సేన్, సర్పంచ్ పాలకీర్తి కోటేశ్వరమ్మ, సాయిపేట బిట్–1 ఎంపీటీసీ ఉన్నం గోవిందమ్మ, ఎంపీడీఓ బ్రహ్మయ్య, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు శ్రీనివాసరావు, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాల పంపిణీ

వింజమూరు: వింజమూరు సచివాలయం–1 పరిధిలో మంగళవారం సర్పంచ్ సృజన ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. పలువురికి ధ్రువీకరణ పత్రాలు ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ అనంగి రమణయ్య, సొసైటీ అధ్యక్షుడు జూపల్లి రాజా, వైస్ సర్పంచ్ మిడదాల జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరి: మాట్లాడుతున్న జెడ్పీటీసీ మోది రామాంజనేయులు



నువ్వూరుపాడులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి

సాహిత్య, కళా సాంస్కృతిక వేదిక కావలి



మాట్లాడుతున్న నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధాకర్‌రెడ్డి

కావలి: కావలి పట్టణం సాహిత్య, కళా సాంస్కృతిక వేదికగా ఉందని రచయిత, సీనియర్ జర్నలిస్ట్ పానుగోటి కృష్ణారెడ్డి అన్నారు. ప్రముఖ రచయిత వివినమూర్తి రచించిన 'వివేచన' పుస్తకాన్ని నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేబాకుల సుధాకర్‌రెడ్డి ముద్రించగా, అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. స్థానిక ఒక కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో పానుగోటి మాట్లాడుతూ నా ఫౌండేషన్ సృష్టికర్త లేబాకుల సుధాకర్ కావలిలో 40 ఏళ్ల క్రితమే ఫిలిం సొసైటీ ఏర్పాటు చేసి శాంతారాం విదేశీ సినిమా ప్రదర్శించారని కొనియాడారు. 20 ఏళ్ల నుంచి బాల సుబ్రహ్మణ్యం ఆర్ట్స్ (బామా) పేరుతో రాష్ట్రంలో ఉత్తమ కళాకారులను ఎంపిక చేసి కళా ప్రదర్శనలు, సురభి వంటి నాటకాలు ప్రదర్శనలు, పాడుతా తీయగా వంటి కార్యక్రమాలతో ఎంతో మంది కళాకారులను సమాజానికి, గాయకులను సినిమాలకు పరిచయం చేశారని చెప్పారు. విశిష్ట అతిథి డాక్టర్ మనం వెంకటనాయుడు తెలుగుకు ఎంతో సేవ చేశారని కొనియాడారు. మనసు ఫౌండేషన్ స్థాపించి అనేక గ్రంథాలయాల చుట్టూ తిరిగి ఆంధ్ర సాహిత్యం, సినిమా పత్రికలు జానపద గీతాలు హస్తపతులు సాహిత్యం సేకరించి దాదాపుగా కోటి 40 లక్షలు డిజిటలైజేషన్ చేసి తెలుగు కళామతల్లికి సాహిత్య సేవ చేశారని వివరించారు. పుస్తక రచయిత వివినమూర్తి గురించి మాట్లాడుతూ ఆయన ఎన్నో రచనలు చేసి సమాజానికి ఉపయోగపడ్డారని చెప్పారు. గొప్ప సామాజిక స్ఫృహ కలిగిన వారని, ఆయన రచనలు పాఠకులను చదివిస్తాయని తెలిపారు. పెనుగొండ లక్ష్మీనారాయణ గురించి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా అభ్యుదయ సాహిత్యంలో వివిధ బాధ్యతలు చేపట్టారన్నారు. విధిత పుస్తకానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య విమర్శ పురస్కారం లభించిందని, గుంటూరు కథలు పుస్తకానికి సహ సంపాదకులుగా ఉన్నారు. గుంటూరు సీమ సాహిత్య చరిత్ర గ్రంథాన్ని కూడా వెలువరించారని. విశాలాంధ్ర తెలుగు కథ, కవిత ఓ కవిత సంకలనాలకు సహ సంపాదకులుగా ఉన్నారని వివరించారు. ముఖ్యవక్త గంగిశెట్టి శివకుమార్ కథలు 50 ఏళ్లుగా బాలల పత్రికల్లో ప్రచురించబడ్డాయని చెప్పారు. నెల్లూరు చరిత్ర కూడా రాశారు. ఆయన అమెరికా పిల్లల కోసం మూన్ బ్యూటీ అనే బొమ్మలు కథలు పుస్తకాలను రాశారని తెలిపారు. చందమామ బాలల పత్రికలు 1982–83లో రెండేళ్ల ఉప సంపాదకులుగా పనిచేశారని, అధికారభాషా సంఘం అవార్డు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, బాలల అకాడమీ అవార్డులు వచ్చాయని వివరించారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



లబ్ధిదారుకు అందిన పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏఎస్‌పేట మండలంలోని చౌటభీమవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలను తెలుసుకునేందుకు, వాటిని పరిష్కరించేందుకే గ్రామ వలంటీర్ వ్యవస్థను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వారి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలు ప్రతి ఒక్కరికీ చేరుతున్నాయో లేదో తెలుసుకునేందుకే ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు అమ్మఒడి వంటి పథకాలను ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు ఆర్థిక రుణభారం తగ్గించిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీయేనని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుమల, మధు, రాజవోలు సొసైటీ చైర్మన్ కొల్లారు ప్రభాకర్‌రెడ్డి, మాజీ చైర్మన్ కాటంరెడ్డి నారసింహారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, అంబవరపు కోటిరెడ్డి, జిలానీ, షబ్బీర్ తదితరులు ఉన్నారు.

ఏడీఎఫ్ ద్వారా ఆత్మకూరు అభివృద్ధి

- గోసల రాఘవరెడ్డి సేవలు అభినందనీయం
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: ఆత్మకూరు నియోజకవర్గీయులు వివిధ రంగాల్లో స్థిరపడిన వారందరిని ఒకేతాటిపైకి తెచ్చి నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసేందుకు ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు చేశామ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏఎస్‌పేట మండలం అనుమసముద్రంలో శంకర నేత్రాలయ సహకారంతో డాక్టర్ గోసల రాఘవరెడ్డి, డాక్టర్ గీతాంజలి కుటుంబ సభ్యుల నిర్వహిస్తున్న నేత్ర వైద్యశిబిరంలో ఎమ్మెల్యే మేకపాటి పాల్గొన్నారు. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్న గోసల రాఘవరెడ్డి వారి బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన వైద్యశిబిరం ద్వారా సుమారు 2,500 మంది వరకు కంటి వైద్య చికిత్సలు పొందారని, 300 నుంచి 400 మంది వరకు ఇక్కడే ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు 200 మందికి చెన్నైకు తీసుకెళ్లి ఆపరేషన్లు చేయించి వారికి కళ్లకు రక్షణగా ఈ వైద్యశిబిరం నిలిచిందని, పుట్టిన ఊరి కోసం, నియోజకవర్గం కోసం ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో రాఘవరెడ్డి లాంటి వ్యక్తులు ముందుకు రావడం శుభపరిణామన్నారు. ఏడీఎఫ్ ద్వారా ఇప్పటికే దాదాపు 30 మంది వరకు తమ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. డిజిటల్ క్లాస్‌రూంలు, లైబ్రరీలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారని, అతి త్వరలో ఈ పనులన్నీ ప్రారంభించి పూర్తి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కో ఆర్డినేటర్ పులిమి రమేష్‌రెడ్డి, సర్పంచ్ కుడారి హజరతమ్మ, మండల కో ఆప్షన్ సభ్యులు సంధాని, మాజీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అహ్మద్, వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షౌకాత్ ఆలీ, మాజీ ఎంపీటీసీ సభ్యులు షబ్బీర్, కాటంరెడ్డి నారసింహారెడ్డి, సూరా శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- మేకపాటి రాజారెడ్డి



సీతారామపురంలో లబ్ధిదారులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న మేకపాటి రాజారెడ్డి

సీతారామపురం: కుల, మత, పార్టీలకతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం సీతారామపురం బిట్–2 సచివాలయంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నేరుగా నగదును వారి ఖాతాల్లో జమ చేస్తుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నాయన్నారు. చంద్రబాబు ఆరు వందల అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ఎక్కడా లేని విధంగా అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, మనబడి నాడు–నేడు కార్యక్రమాల అమలు ద్వారా ప్రతి ఒక్కరూ చదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగడానికి అవకాశం ఏర్పడిందన్నారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలు, బీసీ ఎస్సీ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించడానికి ఆసరా, చేయూత వంటి పథకాలు ఎంతగానో దోహదం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, జెడ్పీటీసీ చెరుకుపల్లి రమణారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, మండల జేసీఎస్ కన్వీనరు బాలినేని మాబయ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చప్పిడి తిరుపతిరెడ్డి, గుర్రం సుబ్బయ్య, తిరుపాలు, ఈరి ప్రసాద్, ఓబులేసు పాల్గొన్నారు.

ఉదయగిరిని జిల్లా చేయాలని మేకపాటికి వినతి



మేకపాటికి వినతిపత్రం అందిస్తున్న జిల్లా సాధన సమితి సభ్యులు

ఉదయగిరి: అన్ని రంగాల్లో వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గ కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా చేసి అభివృద్ధి చెందేలా చూడాలని జిల్లా సాధన సమితి సభ్యులు మంగళవారం ఉదయగిరిలో మేకపాటి రాజారెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న ఉదయగిరి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. మూడు జిల్లాల సరిహద్దుగా ఉదయగిరి ఉందని, దీనిని జిల్లా కేంద్రంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉదయగిరి–నందవరం మార్గాన్ని డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్, సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ వేణుగోపాల్, సభ్యులు రామిరెడ్డి, దస్తగిరి అహ్మద్, ఖాదర్‌బాష పాల్గొన్నారు.